


విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 28-09-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 15 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం

## అధికారులకు సీఎం వైఎస్ జగన్ ఆదేశం

## వర్షం తగ్గుముఖం పట్టగానే యుద్ధ ప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలి

## తుపాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



అమరావతి: గులాబ్ తుపాను, అనంతర పరిస్థితులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుపాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. తుపాను అనంతర పరిస్థితులను సీఎస్ ఆదిత్య నాథ్ దాస్ సీఎం జగన్‌కు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వర్షం తగ్గుముఖం పట్టగానే యుద్ధ ప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అరగంటకూ విద్యుత్ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తెచ్చుకోవాలని సూచించారు. ఆ మేరకు వెంటనే చర్యలు తీసుకుని, విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఆదేశించారు. ఇవాళ కూడా అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సీఎస్‌కు ఆదేశించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. బాధిత ప్రాంతాల్లో మానవతా దృక్పథంతో ఉదారంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. బాధితులకు సహాయం చేయడంలో వెనకడుగు వేయొద్దని అన్నారు. సహాయక శిబిరాల్లో అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, మంచి వైద్యం, రక్షిత తాగునీరు అందించాలన్నారు. అవసరమైన అన్నిచోట్లా సహాయక శిబిరాలను తెరవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

విశాఖ నగరంలో ముంపు ప్రాంతాల్లో వర్షపు నీటిని పంపింగ్ చేసి తొలగించే పనులు ముమ్మరంగా చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. సహాయ శిబిరాల నుంచి బాధితులు వెళ్లేటప్పుడు కుటుంబానికి రూ.1000 చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాలని ఆదేశించారు.

తాగునీటి వనరులు వర్షపు నీరు కారణంగా కలుషితమయ్యే ప్రమాదం ఉన్నందున వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించాలని సూచించారు. జనరేటర్లతో వాటర్ స్కీంలు నిర్వహించాలని, పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన ఎన్యుమరేషన్ చేయాలన్నారు. నష్టం అంచనాలు వెంటనే సిద్ధంచేసి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్యుమరేషన్ చేసేపటప్పుడు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఒడిశాలో కూడా బాగా వర్షాలు కురుస్తున్నందున, అకస్మాత్తుగా వర్షాలు వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు. వంధార, నాగావళి నదీ తీర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట వారిని సహాయ శిబిరాలకు తరలించాలని, రిజర్వాయర్లలో నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. నీటిని విడుదల చేయాలన్నారు. ఈ సమీక్షలో విజయనగరం నుంచి సమీక్షలో మంత్రి బొత్స సత్యనారాయణ, విశాఖ నుంచి మంత్రి అవంతి శ్రీనివాస్, విపత్తు నిర్వహణ కమిషనర్ కన్నబాబు, శ్రీకాకుళం నుంచి డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ ఐడీ

## 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్'ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: భారత వైద్యారోగ్య రంగంలో నూతన అధ్యాయానికి ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారు. 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్'ను సోమవారం ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ ఐడీ కేటాయిస్తామని ప్రకటించారు.

'పేద, మధ్యతరగతి ప్రజల వైద్య చికిత్సలకు ఎదురయ్యే సమస్యలను తొలగించడంలో ఈ మిషన్ పెద్ద పాత్ర పోషిస్తుంది. 130 కోట్ల ఆధార్ ఐడీలు, 118 కోట్ల మొబైల్ సబ్‌స్క్రైబర్లు, సుమారు 80 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులు, 43 కోట్ల జన్‌ధన్ బ్యాంక్ ఖాతాలు.. ఇంత భారీ అనుసంధాన మౌలిక సదుపాయాలు ప్రపంచంలో మరెక్కడా కనిపించవు.

దేశంలో రేషన్ పంపిణీ నుంచి పరిపాలన వరకూ.. ఇలా ఆయా రంగాల్లో డిజిటల్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నా య'ని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

**సమాచారానికి పూర్తి భద్రత..**

ఈ మిషన్ ద్వారా దేశ పౌరుల ఆరోగ్య వివరాలు, రికార్డులను డిజిటలీకరణ చేయనున్నారు.

ఈ క్రమంలో వారికి వ్యక్తిగత హెల్త్ ఐడీ ఇవ్వనున్నారు.

ఈ ఐడీలో వారి ఆరోగ్య సమాచారాన్ని పొందుపర్చి.. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తారు.

వైద్యులు, ఆసుపత్రులు, హెల్త్‌కేర్ సర్వీస్ ప్రొవైడర్లు ఈ సమాచారం ఆధారంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

వ్యక్తుల ఆరోగ్య సమాచారానికి పూర్తి భద్రత ఉంటుందని తెలిపారు. గతేడాది ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

ప్రస్తుతం ఆరు కేంద్రపాలిత ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలవుతోంది.

కార్యక్ర మం ప్రారంభానికి ముందు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ.. ప్రధాని ఈ మిషన్‌ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు.

ఆరోగ్య రంగంలో ఇది విప్లవాత్మక మార్పులను తెస్తుందని అభిప్రాయపడ్డారు.

# వాయుగుండంగా బలహీన పడిన గులాబ్ తుపాను




అమరావతి: కళింగపట్నం వద్ద తీరాన్ని దాటిన గులాబ్ తుపాను తీవ్రత తగ్గి వాయుగుండంగా బలహీన పడిందని వాతావరణశాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌కు 65 కిలోమీటర్లు, తెలంగాణలోని భద్రాచలానికి 120 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది. రానున్న 24 గంటల్లో తుపాన్ మరింత బలహీనపడి అల్పపీడనంగా మారుతుందని ఐఎండీ స్పష్టం చేసింది. గడచిన 6 గంటలుగా ఇది గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతూ అరేబియా సముద్రంలోకి ప్రవేశించే అవకాశముందని అంచనా వేసింది. సెప్టెంబరు

తరువాయి 2లో..

# డిజిటల్ హబ్ గా విశాఖ

- సేంద్రీయ సాగు, చిరుధాన్యాల ఉత్పత్తితో ఆరోగ్యాంధ్రగా రాష్ట్రం
- సివిల్స్ ర్యాంకర్ల విజయగాధలను యువత ప్రేరణగా తీసుకోవాలి
- రాయలసీమలో 7392 కోట్ల రూపాయలతో రహదారుల అభివృద్ధి,
- 2205 కోట్ల రూపాయలతో రాష్ట్ర రహదారులకు మరమ్మత్తులు చేపట్టనున్న రాష్ట్ర ప్రభుత్వం

- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : రాష్ట్ర పరిపాలనా రాజధాని విశాఖనగరం డిజిటల్ హబ్ గా మారుతోందని నగరంలో ఇప్పటికే పలు కంపెనీలు డిజిటల్ మార్కెటింగ్ సేవలు అందిస్తున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ట్విట్టర్ వేదికగా వివిధ అంశాలు ప్రస్తావించారు. మానవ వనరులు కూడా విశాఖనగరంలో పుష్కలంగా లభిస్తుండడంతో డిజిటల్ రంగం మరింతగా విస్తరిస్తుందని తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఐటి నిపుణులు అంచనా వేస్తున్నారని వెల్లడించారు. గడిచిన రెండు సంవత్సరాలలో ఈ రంగంలో బారీగా ఉపాధి అవకాశాలు పెరిగాయని పలు కంపెనీలు తమ యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. రానున్న ఐదేళ్ళలో విశాఖనగరంలో 20 వేల మందికి ఈ రంగంలో ఉపాధి లభింస్తుందని అన్నారు. సేంద్రీయ సాగు, చిరుధాన్యాల ఉత్పత్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మార్చాలని దృఢ సంకల్పంతో ఉన్నారని ఈ మేరకు రానున్న రెండేళ్ళలో చిరుధాన్యాల ఉత్పత్తి రెట్టింపు చేయడమే లక్ష్యంగా నిర్ణయించారని

తరువాయి 2లో..

# ఏపీలో కొత్తగా 618 కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 38,069 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 618 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 6 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 14,142 కు చేరింది.

గత 24 గంటల్లో 1,178 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,89,391 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సోమవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 12,482 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,47,459 కు చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,81,32,713 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.




# రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సోమవారం విఎమ్ఆర్ డిఎ చిల్డ్రన్ ఎరీనాలో మన రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కరోనా కారణంగా ఎక్కువగా దెబ్బతిన్నది పర్యాటకరంగమని అన్నారు. కరోనా పరిస్థితులకు ముందు ఏడాదికి రూ.130 కోట్ల ఆదాయం వచ్చే రాష్ట్ర పర్యాటకం ఇప్పుడిప్పుడే పుంజుకుంటుందన్నారు. రాజకీయ ప్రత్యర్థులు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేసేముందు ఈ విషయం గ్రహించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్త టూరిజం పాలసీని తీసుకొచ్చి రాష్ట్ర పర్యాటకాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. 13 జిల్లాల్లో 5 స్టార్ హోటల్స్ నిర్మించే క్రమంలో విశాఖ, తిరుపతి నగరాల్లో హోటల్స్ నిర్మించేందుకు ఒబెరాయ్ హోటల్స్ ముందుకు వచ్చిందనీ కరోనా కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 950 కి.మీ. సముద్ర తీర ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. లంబసింగిలో కూడా పనులు ప్రారంభించామని, మౌలిక వసతులు కల్పిస్తున్నామని, శ్రీకాకుళం నుంచి హార్స్ లీ హిల్స్ వరకూ టూరిజం పరంగా రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. రుషికొండలో హోటల్ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. పీపీపీ పద్ధతిలో ఇన్వెస్టర్స్ ను ఆకర్షించి పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పరంగా ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. ఇప్పటికే రాయలసీమ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు, గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలతో నాలుగు రీజియన్లుగా

తరువాయి 2లో..

# ముంపునకు గురయ్యే ప్రాంత ప్రజలను తరలించాలి




శ్రీకాకుళం : నదీ పరీవాహక ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. ఒడిషాలో కురుస్తున్న వర్షాలు కారణంగా నదీ పరీవాహక ప్రాంతాలు వరదలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సోమ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గులాబ్ తుఫాన్ ప్రభావం ఏ మేరకు ఉందో అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ పునరుద్ధరణ తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కుటుంబాలకు మానవతాధృక్పదంతో వ్యవహరించాలన్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల నుంచి నీటిని పంపింగ్ చేయాలని ఆయన సూచించారు. వరదలకు, తుఫాను కు గురైన కుటుంబాలకు అవసరం మేరకు వెయ్యి రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించుటలో వెనుకంజ వేయరాదని ముఖ్య మంత్రి ఆదేశించారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. నష్టాలను అంచనా వేయాలని ఆయన చెప్పారు. ఆకస్మిక వరదలను ఆలోచించాలని, మానవ తప్పిదం ఎక్కడా జరగరాదని ముఖ్య మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ మాట్లాడుతూ గులాబ్ తుఫాన్ ప్రభావం, అనంతరం జరిగిన పునరుద్ధరణ చర్యలను వివరించారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. పునరావాస కేంద్రాలను మంగళ, బుధ వారాల వరకు కొనసాగించాలని సూచించినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాల నుండి ఇంటికి వెళ్ళేటప్పుడు గృహాల సురక్షిత ను తనిఖీ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో 7 మండలాల్లో 50 నుండి 80 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచాయన్నారు. విద్యుత్తు పునరుద్ధరణ జరగాల్సి ఉందన్నారు. సాయంత్రం నాటికి పునరుద్ధరణ జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఒక మత్స్యకారుని ఆచూకీ లభ్యం కావలసి ఉందని పేర్కొన్నారు.

12 మండలాల్లో 64 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, 38 పునరావాస కేంద్రాల్లో 1514 మంది ఉన్నారని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బార్డార్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, కె.శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం కృషి




రాష్ట్ర టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. పర్యాటకులకు 3 రోజుల ప్యాకేజీని కూడా సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆరు ఎయిర్ పోర్టులను, రోడ్డు,

రైల్ కనెక్టివిటీని టూరిజంకు ఉపయోగించుకుని టూరిస్టులను ఆకర్షిస్తామన్నారు. ప్రస్తుతం కరోనా నిబంధనలతో రాష్ట్రంలో పర్యాటక రంగం నడుస్తోందని తెలిపారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి అనేక ప్రకాళికలు సిద్ధం చేశామని ఏపీ టూరిజం శాఖ ఎం.డీ ఎస్. సత్యనారాయణ తెలిపారు. పర్యాటకంగా దేశంలో ఏపీ ఎంతో కీలకమైన రాష్ట్రమని తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి నిచ్చే రంగం టూరిజం అని అన్నారు. వాణిజ్య పోర్టల్ ద్వారా టూరిజంను సులభతరం చేస్తామని అన్నారు. 2020-25 టూరిజం పాలసీలో భాగంగా విద్యుత్ రీయంబర్స్ మెంట్ ను యూనిట్ 2 రూపాయలకే ఇస్తామని అన్నారు. మెగా టూరిజంలో భాగంగా ల్యాండ్ అలాట్ మెంట్, స్టాంపుడ్యూటీ, జీఎస్టీ మినహాయింపు ఇస్తామన్నారు. టూరిజం అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని. అందుకుతగ్గ మౌలిక

సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ప్పటికే 20 టూరిస్ట్ ప్యాకేజీలు అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో బుద్ధిజం సర్క్యూట్ అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర జీడీపీలో పర్యాటకం పెరగాలనేది సీఎం లక్ష్యమని అందుకు తగ్గట్టుగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టరు డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ కరోనా కారణంగా పర్యాటకరంగం వెనకబడిందన్నారు. విశాఖపట్నం జిల్లాలో పర్యాటకంగా ఎన్నో ఆకర్షణీయమైన స్థలాలు, అంశాలు వున్నాయన్నారు. టూరిజం పాలసీ దృష్ట్యా మనం వేగంగా అడుగులు వేయాలన్నారు. జిల్లాలో 8 బీచ్ ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. రుషికొండ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నో టూరిజం ప్రాజెక్టులు జరుగుతున్నాయన్నారు. హెూటలియర్స్ అసోషియేషన్ ప్రతినిధులు లోన్స్ కు సంబంధించి చర్చించడానికి బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. బీచ్ రోడ్డులో శని, ఆదివారాలలో సందర్శకులను ఈనెల 30వ తేదీ తరువాత కోవిడ్ నిబంధనలకు లోబడి అనుమతిస్తామని చెప్పడంతో సభలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ అరిమండ వరప్రసాద్‌రెడ్డి, నగర మేయర్ హరి వెంకట కుమారి, వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఎంపీలు డాక్టర్ బి.సత్యవతి, గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యేలు గుడివాడ అమర్నాథ్, గొల్ల బాబూరావు, తిప్పల నాగిరెడ్డి, ఏమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, గిరిజన కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభా స్వాతిరాణి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, చైర్ పర్సన్లు, హెూటల్ అసోసియేషన్, ట్రావెల్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## విశాఖ ఉక్కు అమ్మడానికి వీలులేదు...

### నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి - ఇంటక్



ములగాడ: భారత్ బంద్ సందర్భంగా జిల్లా ఇంటక్ ప్రధాన కార్యదర్శి భోగ విల్లి నాగభూషణం ఆధ్వర్యంలో సోమవారం ఇంటక్ కార్యకర్తలు కోరమండల్ ఫెర్టిలైజర్స్ గేటు దగ్గర నుండి మల్కాపురం వరకు ఊరేగింపుగా వెళ్లి , భారత్ బంద్ ను జయప్రదం చేయాలి అని కోరారు. విశాఖ ఉక్కు అమ్మడానికి వీలు లేదని ,నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉంచాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక 4 కోడ్ ల ను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం చేయరాదని , రక్షణ రంగంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ లను ప్రైవేటీకరణ చేయరాదని ,పెరిగిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించాలని ,నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నినాదాలు చేస్తూ ,భారత బంద్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టియుసి కార్యదర్శి టి సాంబశివరావు ,హెచ్ పీసీల్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ ఇంటక్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్ తాతబాబు సంయుక్త కార్యదర్శి పిల్ల వెంకట అప్పారావు, కోశాధికారి. వి నాగరాజు తో పాటు సుమారు వందమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలను 564 మంది తరలింపు

### 73 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

### జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



శ్రీకాకుళం : జిల్లాలో 564 మందిని లోతట్టు ప్రాంతాలు నుండి తుఫాను పునరావాస కేంద్రాలకు 564 మందిని తరలించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ వెల్లడించారు. గులాబ్ తుఫాను కారణంగా మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలను తుఫాను పునరావాస కేంద్రాలకు తరలింపు కార్యక్రమం చేపట్టారు. ఇందులో మంచినీళ్ళపేట గ్రామంలో 12 మందిని, బైపల్లి గ్రామానికి చెందిన 54 మందిని, ఎల్.డి. పేట గ్రామానికి చెందిన 26 మందిని ఆయా గ్రామాలలోని మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. మెట్టూరు గ్రామానికి చెందిన 65 మందిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించగా, పూడిలంక గ్రామంలోని 73 కుటుంబాలకు నిత్యావసర సరకులు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. పలాస మండలంలో బిండి-సరియాపల్లి గ్రామాలకు చెందిన 82 మందిని బ్రెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ భవనంలోకి తరలించడమైనదని, అమలకుడియ గ్రామానికి చెందిన 150 మందిని బ్రాహ్మణతర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకి తరలించినట్లు తెలిపారు. బొడ్డపాడు గ్రామానికి చెందిన 100 మందిని బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకి, రంగోయి గ్రామానికి చెందిన 50 మందిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకి తరలించడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

## డిజిటల్ హబ్ గా విశాఖ

విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. రైతు సంక్షేమమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇటీవల విడుదలైన యుపిఎస్ సి ఫలితాలలో ర్యాంకులుసాధించిన వారి విజయగాథలను యువత ప్రేరణగా తీసుకోవాలని అన్నారు. 45వ ర్యాంకు సాధించిన అనిల్ బోసక్ (బిహార్) తండ్రి సైకిల్ పై దుస్తులమ్మే ఓ చిరువ్యాపారి అని, 481వ ర్యాంకు సాధించిన తివేంద్రం యువతి అవస్థి తండ్రి నిర్మాణ రంగ కార్మికుడని, 577 వ ర్యాంకు సాధించిన మహారాష్ట్రకు చెందిన పూజా కదమ్ కు 15% మాత్రమే కంటిచూపు ఉందని అన్నారు. కష్టాలను ఎదురీది లక్ష్యాలకు అందుకున్న ఇటువంటి వారి విజయగాథలను నేటితరం యూవత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదన మేరకు ఎన్ హెచ్ ఏ ఐ రాయలసీమ ప్రాంతంలో 7392 కోట్ల రూపాయలతో 528 కిలోమీటర్ల మేర నాలుగు ప్రధాన రహదారులను నాలుగు లేన్ల రహదారులుగా అభివృద్ధి చేసేందుకు రంగం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 2205 కోట్ల రూపాయలతో రాష్ట్ర రహదారులకు మరమ్మత్తులు చేపట్టనుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాశన సభా వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ జన్మదినం సందర్భంగా ఆయనకు ట్విట్టర్ ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగతంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## జగదాంబ కూడలి లో సీపీఎం ఆధ్వర్యంలో బంద్ విజయవంతం




విశాఖపట్నం : జరిగిన భారత్ బంద్ లో భాగంగా సిపిఎం జగదాంబ జోన్ ఆధ్వర్యంలో జగదాంబ థియేటర్ మొదలుకొని KGH డౌన్, సూర్యాభాగ్ మీదుగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. జగదాం బ కూడలి లో గల అన్ని షాపుల వారు షాపులు తెరవ కుండా బంద్ కు తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ సీనియర్ నాయకులు వై.రాజు గారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశాన్ని అమ్మకానికి పెట్టిందని దేశానికి వెన్నుముక లాంటి ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు ఇస్తుందని ఇది చాలక ఇప్పుడు మానిటైజేషన్ పేరుతో రోడ్లు, రైళ్లు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్ట పెడుతుందని, 3 నల్ల రైతు చట్టాలను రద్దు చేయమని సంవత్సరకాలంగా రైతులు పోరాడుతున్నా కనీసం పట్టించుకోవడం లేదని రాష్ట్రాలకు అందవలసిన జీఎస్టీ బకాయిలను ఎగ్గొట్టిందని పైగా విద్యుత్ సంస్కరణలు పట్టణ సంస్కరణలు అమలు చేయాలంటూ రాష్ట్రాలపై ఒత్తిడి తీసుకు వస్తుందని కావున ప్రజలందరూ పోరాటాల ద్వారా ఈ మోడీ ప్రభుత్వం యొక్క రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కోవాలని అందులో భాగంగా జరుగుతున్న ఈ బందును జయప్రదం చేసిన దేశ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జోన్ కమిటీ కన్వీనర్ సుబ్బారావు గారి నాయకత్వంలో వామపక్షాలు పూర్ణ మార్కెట్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు మరో ర్యాలీ తీయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, కార్మికులు, మహిళలు, ప్రజా సంఘాలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రెండవ జోన్లో వేలం నిర్వహణ

విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, రెండవ జోన్ పరిధిలో మూడు సంవత్సరాలు గుత్తకు ఇచ్చుటకు దిగువ తెలుపబడిన తేదీలలో రెండవ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించాబడునని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము ఒక ప్రకటనలో తెలిపారు. తేది.29-09-2021(బుధవారం)న ఉదయం 10.00 గం..లకు కైలాష్ గిరి వద్ద ఉన్న దుకాణముల నెంబర్లు: 1,5,6,11 మరియు 12(వార్డునెం.9), ముడసర్లోవ క్యాంటీన్, ఆరిలోవ(వార్డు నెం.13), ముడసర్లోవ నందు గల ఐస్ క్రీం తోపుడు బళ్ళు, ఆరిలోవ(వార్డు నెం.13), ముడసర్లోవ మరియు మిధిలాపురి ఉడా కాలనీ వద్ద గల ఫల సాయం, మారికవలస వద్దగల మార్కెట్ (వార్డు నెం.8), ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ నందుగల కళ్యాణ మండపం, ఆరిలోవ(వార్డు నెం.13), బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, బాలాజీ నగర్(వార్డు నెం.11), పి.వి. నరసింహా రావు కళ్యాణ మండపం, మధురవాడ, (వార్డు నెం.7), ఆర్.జి.కె. కళ్యాణ మండపం, మారికవలస కళ్యాణ మండపం(వార్డు నెం.8) మొదలగునవి వేలం నిర్వహించబడునని కావున, ఆసక్తి గల గుత్తేదారులు, సంస్థలు బహిరంగ వేలంపాటలో పాల్గొనవచ్చునని పూర్తి వివరముల గూర్చి జివిఎంసి రెండవ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల లోపు పర్యవేక్షకుని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## వాయుగుండంగా బలహీన పడిన గులాబ్ తుపాను

30వ తేదీ నాటికి మహారాష్ట్ర-గుజరాత్‌కు సమీపంలో అరేబియా సముద్రంలోకి ప్రవేశించి మళ్లీ బలపడే సూచనలు ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది.

వాయుగుండం ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్రలోని విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయి. అలాగే కోస్తాంధ్ర జిల్లాలు, రాయలసీమ, తెలంగాణల్లోనూ విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. ఉత్తర కోస్తా-ఒడిశా తీరప్రాంతాల్లో సముద్రం ఇంకా అలజడిగానే ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. విశాఖ, గజపతినగరం, నెల్లిమర్లలో అత్యధికంగా 28 సెం.మీ వర్షపాతం నమోదయ్యింది.

## శరన్నవరాత్రులకు ముస్తాబవుతున్న కన్యాకాపరమేశ్వరి ఆలయం

విశాఖపట్నం: పాతనగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలో వున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో లివాసవి దేవి శరన్నవరాత్రుల మహెూత్సవములులి ఈనెల 7వ తేది నుండి 15వ తేదీ వరకు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. 145 సంవత్సరాల చరిత్ర గల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఈ సంవత్సరం కరోనా కారణంగా నిరాడంబరంగా జరుపతలపెట్టిన శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మూలవిరాట్ ను ప్రతీరోజు రోజుకొక అవతారమూర్తి రూపంలో అలంకరించి విషేష పూజాదికాలు దేవాలయ అర్చకస్వాములచే నిర్వహిస్తున్నట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. కరోనా విపత్తు కారణంగా శరన్నవరాత్రుల్లో మహిళలచే ప్రత్యేక పూజలు నిర్వహించడంలేదని తెలిపారు. అమ్మవారికి శరన్నవరాత్రుల్లో ప్రతీ రోజు పరోక్షపద్దతిలో భక్తులు తమ గోత్రనామాలతో పూజ చేయించదలచే భక్తులు ముందుగా దేవస్థానంలో సంప్రదించి నామమాత్రపు రుశుం చెల్లించవలసి వుంటుందని చెప్పారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా అమ్మవారికి ప్రతీ రోజు తెల్లవారు జామున 2 గంటలకు ప్రత్యేక పంచామృతాభిషేకం, ఉదయం మరియు సాయంత్రం చండీ హెూమం, చండీ పారాయణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరియు అమ్మవారు మూలవిరాట్ ను రోజుకొక ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీరోజు ఉదయం 8 గంటలనుండి రాత్రి 9గంటల వరకు దర్శనం కలిగిస్తున్నట్ల తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే కన్నబాబురాజుకు రుణపడి ఉంటా

### - జడ్పీటీసీ లాలం రాంబాబు



అచ్యుతాపురం : ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు రాజు) సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని జడ్పీటీసీ లాలం రాంబాబు (రాము) అన్నారు. సోమవారం జడ్పీ టీసీ రాము విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి అలుపెరగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు తనపై నమ్మకంతో జడ్పీటీసీగా గెలిపించారని, ఇందుకు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. అలాగే జడ్పీటీసీగా ఘన విజయాన్ని అందించిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్ బంద్ జయప్రదం




సబ్బవరం : మండల కేంద్రంలో సోమవారం భారత్ బంద్ జయప్రదం అయ్యింది ఈ బంద్ కు నిరసనగా విద్యా,వాణిజ్య, వ్యాపారా సంస్థలు బ్యాంకులు సంపూర్ణ మద్దతు తెలిపాయి సీపీయమ్ ఆధ్వర్యంలో ర్యాలీగా నిరసనలు తెలుపుతూ రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని బిగ్గరగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షుడు గండి నాయని బాబు మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, పెట్రోలు డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో సత్యవతి, కోటి, కె.లక్ష్మి ప్రసన్న, గౌరి,వి.రమణ,ఉమ, వి. వరలక్ష్మి, పెంటారావు, గౌరీసు తదితరులు పాల్గొన్నారు.

## గులాబ్ తుఫాను ప్రభావంతో


## 27వవార్డులో పలుచోట్ల నేలకొరిగిన చెట్లు



విశాఖపట్నం : 27వ వార్డులో గులాబ్ తుఫాను ప్రభావంతో వార్డులో రెండు చోట్ల చెట్లు విరిగి నేలకొరిగాయి. ఇందువల్ల వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. పరిసర ప్రాంతాలు విద్యుత్ సరఫరా నిలిచిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది. శ్రీనగర్ ప్రాంతం శ్రీకృష్ణ విద్యామందిర్ సమీపంలో ఒక పెద్ద చెట్టు విరిగిపడ్డ విషయాన్ని తెలుసుకుని కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి వెంటనే సంబంధిత అధికారులును, సిబ్బందిని రప్పించి చెట్టును ముక్క ముక్కలుగా కట్ చేసి వాహనంలో తరలించి వెంటనే దొండపర్తి, మండా వారి పేటలో పడిపోయిన చెట్టును కూడా కట్ చేసి వాహనంలో హుటాహుటిన తరలించి ట్రాఫిక్ అంతరాయం తొలగించి యదాస్థితిని కొనసాగ టానికి వీలు కల్పించనందుకు స్థానికులు కార్పొరేటర్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, సానిటరీ కార్యదర్శులు మాధురి, దుర్గారావు సానిటరీ సిబ్బంది, ఇమ్యూనిటి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిల్చిపోయినట్లు ప్రజలు నుండి వినతులు రావటంతో సంబందిత విద్యుత్ %ూజు% తో మాట్లాడి మరమ్మత్తులు చేయించి విద్యుత్ సరఫరా వెంటనే పునరుద్ధరణ చేయించారు.

## ప్రకృతి సోయగాలతోఅలరిస్తున్న సింహగిరి



సింహచలం : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సింహగిరి అణువణువు ప్రకృతి సోయగాలతో అలరిస్తూ ప్రకృతి ప్రేమికులను మంత్ర ముగ్ధులను చేస్తుంది ఈ అందలకోసం చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు సోయగాలను వీక్షిస్తూ పరవశించి పోతున్నారు



## రోడ్డు పై పడి ఉన్న స్తంభాలను చెట్టునుతొలగించిన గ్రామస్థులు

భీమునిపట్నం : జీవీఎంసీ భీమిలి డివిజన్ 2 వ వార్డ్ పరిది డెక్కతి పాలెం లో పెద్ద మర్రి చెట్టు ఓ ఇంటి పై పడిపోవడం తో ఇందువలన కరెంట్ స్తంభాలు పడి పోయి వైర్ లు కూడా తెగిపడి పోవడం తో 2వ వార్డ్ అక్కడ ప్రజలు కార్పొరేటర్ కి తెలియపరిచారు తక్షణమే 2 వ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి గాడు అప్పలనాయుడు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని దగ్గరుండి గ్రామ స్థుల సహాయంతో రోడ్డు పై పడి ఉన్న స్తంభాలను చెట్టును పక్కకు నెట్టించారు.

# నీటి మునిగిన పంట పొలాలు



సబ్బవరం : సబ్బవరం మండలం లో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం తో పెదనాయుడుపాలెం గ్రామంలో రెడ్డి చెరువు ఆయకట్టు తెగబడ్డం వల్ల సుమారు 40-50 ఎకరాలు మరియు పెదనాయుడు చెరువు కింద 20 - 25 ఎకరాలు గులాబ్ తుపాన్ కు నీటి మునిగి రైతులకు కన్నీరు మిగిల్చింది,రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నీటి మునిగిన పొలం ను పరిశీలించడానికి డివిజన్ %ూ.ణ% కోటేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి పోతల సత్యనారాయణ , మండల వ్యవసాయ సలహా కమిటీ డైరెక్టర్ సబ్బవరపు సత్యనారాయణ ట బుజ్జి ఊ , సబ్బవరపు మేజర్ పంచాయతీ వార్డ్ మెంబెర్స్ బోకం రామకృష్ణ, సబ్బవరపు శివ ,మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం లో

## పొంగిపొర్లుతున్న లక్ష్మీదేవి చెరువు



లక్ష్మీపురంలో పొర్లుతున్న నీటి ప్రవాహం బిక్కుబిక్కుమని దాటుతున్న రైతులు

చోడవరం : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గల సుమారు 500 ఎకరాలకు పైగా ఉండే లక్ష్మీదేవి చెరువు ఆదివారం కురిసిన వర్షానికి పూర్తిగా నిండి పొంగి పొర్లుతుంది. దీంతో పొలాలకు వెళ్లే రైతులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ బిక్కుబిక్కుమంటూ వెళు న్నారు. కాగా లక్ష్మీదేవి చెరువు పూర్తిగా నిండి పొర్లు కొట్టు మీదుగా భారీగా నీరు ప్రవహిస్తుం డటంతో పంట పొలాలు పూర్తిగా మునిగి పోయాయి. ఒకపక్క భారీ వర్షాలు, మరోపక్క చెరువు నీటితో పంట పొలాలు మునిగి పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదు కోవాలని, గ్రామ పెద్దలు, ఆది గణపతి నాయుడు కోరుతున్నారు.

## నిరాడంబరంగా వైసీపీ నాయకులు

## సిమ్మి నాయుడు పుట్టినరోజు వేడుకలు



చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో వేద పండితులచే ఆశీర్వచనం అందుకుంటున్న వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు

చోడవరం : మండలంలోని అడ్లూరు గ్రామం వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు పుట్టినరోజు వేడుకలు ఆదివారం నిరాడంబరంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా సిమ్మి నాయుడు కుటుంబ సభ్యులు, అభిమానుల తో కలిసి చోడవరం స్వయంభూ విగ్నేశ్వర దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం అభిమాను సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. సిమ్మి నాయుడు పుట్టినరోజు సందర్భంగా పలువురు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.



అనంతగిరి మండలం లో తుపాను ప్రభావంతో జరిగిన నష్టంలను పర్యవేక్షణ జరిపిన మండల స్పెషల్ ఆఫీసర్ , మండల అభివృద్ధి అధికారి మరియు పంచాయతీ విస్తరణ అధికారి.

1)కాశీపట్నం లో ఉధృతంగా నీటి ప్రవాహం. 2) కొత్తూరు పంచాయతీ శివలింగాపురం స్కూల్ కాంపౌండ్ పై చెట్టు పడి కాంపౌండ్ శిధిలమైనది. 3)కొండిబ పంచాయతీ డముకు గ్రామంలో గొల్లూరు సుబ్బమ్మ, గొల్లూరు బోమల, ఇల్లు మరియు కంచర్ల వెంకట్రావు వంటగది శిధిలములు పర్యవేక్షణ జరిపిన మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్, మండల అభివృద్ధి అధికారి మరియు పంచాయతీ విస్తరణ అధికారి



## భక్తులు మరియు దాతలు ముందుకు వచ్చి అనాథ గోవులకు ఆహారం అందించి

### వాటి ప్రాణాలు కాపాడాలని పిలుపునిస్తూ గోలాలు ఏర్పాటు



సింహాచలం: మహా పుణ్యక్షేత్రంలో శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం వారు భక్తులకు విజ్ఞప్తి జెర్సీ కోడె దూడలు, జెర్సీ ఆవులు దేవస్థానం తొలిపావంచా వద్ద సమర్పించుట వదిలి వేయుట నేరము దేవస్థానం భాద్యత వహించదు.అనే రెండు బేనర్లు పెట్టి దేవస్థానం అధికారులు చేతులు దులుపుకున్నారు.అలా కాకుండ గ్రామాలకు వెళ్లిన దేవస్థానం వారు ప్రచారం చేయగలిగితే జెర్సీ కోడె దూడలు సమర్పణ కట్టడి అవుతుంది.అలా కాకుండ భక్తులు ఎంతో భక్తితో ఆవగాహన లోపంతో సమర్పించే జెర్సీ కోడె దూడలు జెర్సీ ఆవులు గత కొంత కాలంగా సింహాచలం ప్రాంతంలో కొన్ని కబేలాలకు తరలిపోతుండగా మరికొన్ని ఆకలి కేకలతో మరణిస్తున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని సింహాచలం ప్రాంతంలో సంచరిస్తున్న అనాథ గోవులకు త్రాగునీరు మరియు మేత అందించే ప్రయత్నంలో భాగంగా సామాజిక కార్యకర్త విజినిగిరి.బాలభానుమూర్తి మరియు కె.వి.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో అనాధ గోవులకు ఆహారం నిల్వ ఉంచే విధంగా గోలాలు ఏర్పాటుచేయడంతోపాటు అనాధ గోవులకు మేత అందజేశారు.ఈ సందర్భంగా బాలభానుమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో దాతలు మరియు భక్తులు ముందుకు వచ్చి తొలిపావంచా సమీపంలో గల కారు స్టాండ్ లో ఏర్పాటుచేసిన గోలాలులో మేత వేసి గోవుల ప్రాణాలు కాపాడాలని కోరారు.

# పైల శ్రీనువాస్ కష్టంతో వైసీపీ ఘనవిజయం

### - ఎన్నికలు ముందు చెప్పినట్లుగానే ఎమ్మెల్యేకు బహుమతిగా ఎంపిపి, జడ్పిటిసి పీఠాలు

### - విజయబానుప్రతినిథితో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాస్



పరవాడ : ఎలక్షన్ కౌటింగ్ ఎప్పుడు వచ్చిన వైసిపి గెలుపు తధ్యమనీ వైసిపిసెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు ఇటీవలే విజయభాను ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వూలో ముందే చెప్పారు. అయన అన్నట్టు గానే మండల ములో 14 ఎంపిటిసిస్థానాల్లో 11ఎంపిటిసి స్థానాలు వైసిపి కైవసము చేసుకోగా జడ్పిటిసికూడా పియస్ రాజు బారీమెజార్టితో గెలిపొందారు. ఈసందర్భంగా సోమవారం విజయ భాను ప్రతినిథితో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాస్ మాట్లడుతూ ఎలక్షన్ కౌటింగ్ అవ్వకముందు చెప్పినట్లుగానే మండలములో 14ఎంపిటిసి స్థానాలు ఉండగా అందులో పరవాడ1,పరవాడ2,గొర్లివానిపాలెం,రావాడ,కన్నూరు,చీపురుపల్లి1,చీపురుపల్లి2,ముత్యాలమ్మపాలెం1,ముత్యాలమ్మపాలెం2,వెన్నలపాలెం,కలపాక తథితర స్థానాల్లో వైసిపిఘన విజయం సాదించి ఎంపిపిగా పైలవెంకటపద్మలక్ష్మిశ్రీనువాస్ ను, వైసిపి ఎంపిపిగా బందంనాగేశ్వరావుగెలిపొందారు అన్నారు. మండలజడ్పిటిసిగా తాణాంగ్రామానికి చెందిన పి.యస్ రాజు అత్యదిక మెజార్టితో గెలిపొంది ఘనవిజయం సాదించి స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాడ్ కు బహుమతిగా అందజేసామన్నారు. సర్కార్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డిఅదీప్ రాజ్ చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ వలన మండలములో వైసిపి జెండా రెపరెపలాడింది అన్నారు.

రాజకీయాలుకు అతీతింగా సంక్షేమపథకాలుఅన్ని లబ్దిదారులు అందరికీ అందిస్తామన్నారు. పరవాడ మండలాన్ని అభివృద్దివైపు నడిపిస్తామనీ ఈసందర్భంగా పైల శ్రీనువాస్ తెలిపారు.

## గవరవరం లో అక్రమ మద్యం పట్టివేత

### - 87 మద్యం సీసాలు స్వాధీనం



చోడవరం:- మండలంలోని గవరవరం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 87 మద్యం సీసాలను సోమవారం పట్టుకున్నట్లు ఎస్ ఐ అట్టాడ విభూషణ రావు తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గుల్లేపల్లి ఈశ్వరరావు ఇంటి పై దాడి చేసి నిల్వ ఉంచిన మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పెనుసవాలుగా పర్యావరణం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

## తుపాను బాధితులకు అండగా తెదేపా : చంద్రబాబు



అమరావతి: గులాబ్ తుపాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు తమ వంతు సాయం అందజేయాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరకులతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడంలో సహాయం అందించాలన్నారు. బాధితులకు తెదేపా శ్రేణులు అన్ని విధాలా అండగా నిలవాలని సూచించారు. తుపాను ప్రభావంపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజల అవసరాలను తీర్చేవిధంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగకుండా అప్రమత్తంగా ఉండాలని.. ముందస్తు చర్యలు చేపట్టి నష్టాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని సూచించారు.

## కూలిన కమ్యూనిటీ హాల్ రక్షణ గోడను పరిశీలించిన రెయ్యి వెంకటరమణ..



కంచరపాలెం : గులాబ్ తుఫాన్ కారణంగా అంబేద్కర్ కాలనీ లోని ,కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ కూలిపోవడంతో జీవీఎంసీ 51 వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ అక్కడికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు. తుఫాను కు పడిపోయిన ప్రహరీ గోడ వద్ద భవనాన్ని క్షుణ్ణంగా పరీక్షించారు. ఈ ఘటనలో గాయపడిన యువకుణ్ణి పరామర్శించి, తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జీవీఎంసీ అధికారులను సమన్వయపరుస్తూ విస్తృత పర్యటనలు చేపడుతున్నట్లు వెళ్లడించారు .



*గులాబ్ తుఫాన్ తీవ్రరూపం దాల్చిన వేళ ఎడతెరిపి లేని వర్షాలతో అతలాకుతలమైన విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు ఏరియా లో ఉన్న కొండల ప్రాంతం రాధాకృష్ణ లేవుట్ ఏరియాలలో వార్డ్ కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు స్వయంగా ఆ ప్రాంతాల్లో పర్యటించి ఆ ప్రాంత ప్రజల ఇబ్బందులు తెలుసుకొని సంబంధిత జివిఎంసి అధికారులతో మాట్లాడి ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.*

## కవి సమయం

### 'జిజ్ఞాశ'

అమ్మాయిలు - అమ్మాయిలు
అమలాపురం అమ్మాయిలు
అదిరిపోయి ఉన్నారు
అమృత బండాగారాలు నెలకొల్పి ఉన్నారు.
స్వీట్‌స్టాల్ మొదలుకొని
కొబ్బరిబోండాలు అమ్మే వరకు
మీరే అగుపిస్తున్నారు.
రక,రకాల స్వీట్స్ ముందుంచి
నోరూరిస్తున్నారు.
పెద్దాపురం రేట్లు కంటే
అధిక రేట్లు చెప్పుచున్నారు... ॥అ॥
పెద్ద సైజ్ కొబ్బరిబోండాలు కొట్టమంటే;
చిన్న సైజ్ కొబ్బరి బోండాలు కొట్టిస్తున్నారు
ఎం ఇలా చేసావంటే;
చిన్నసైజ్ దానిలో ఎక్కువ నీల్లుంటాయి.
పెద్దసైజ్ దానిలో ఎక్కువ గుజురుంటాది
లేతనీళ్లున్న కాయ కావాలా!
ముదర గుజ్జున్న కాయ కావాలా!
నీల్లు నమిలినట్లు చేస్తుంటారు.. ॥అమ్మాయి॥
పెట్రోల్ మీద అగ్గిపుల్ల గీస్తే;
భగ్గుమన్నటుంటాయి- వీరి బుగ్గలు
వీరి మాటలు
నడిసిరిలో పెట్రోల్ గని ఉన్నట్లుంది
వీరి పోగరు- వీరి వగరు
అరగదూ-తరగదూ వీరి సొగస్సు
ఆ, పెట్రోలు బావుల్లా... ॥అమ్మాయి॥
ఆకలాకలి ఉన్నదంటే;
మా అక్క హోటల్ ఉన్నది
పాలన్నం కావాలా!
సగ్గుబియ్యం అన్నం కావాలా!
వరి కూడన్నం కావాలా!
కొబ్బరి పాలన్నం కావాలా!
దేని రేట్ దానిదే!
పెద్దాపురం రేటు కంటే అధిక రేటు ఉంటది అన్నది... ॥అమ్మాయి॥

...కవితా రచన
యల్.సిద్ధా

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : సప్తమి మ.2.45; మృగశిర రా.6.38; వ.తె.3.51ల 5.46

మంగళవారం 28 -09-2021

**మేషం** : భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటు కుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. **మిథునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. **మకరం** : ఉపాధ్యా యులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. **కుంభం** : గృహంలో నూతన వస్తువులను అమర్చుకోగలుగుతారు. **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువు లకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు




ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపా లలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజ నేయుడుగా ఆయన భక్తులచే పూజాభి ,షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజ నేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించి నట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతా యని విశ్వసిస్తుంటారు.

## శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



## మేఘాద్రిగెడ్డ గేట్లు ఎత్తివేత

# పలు లోతట్టు ప్రాంతాలు జలమయం





గోపాలపట్నం : విశాఖపట్నంలో గులాబు తుఫాను తీవ్రత ఎక్కువగా ఉండటంతో మేఘాద్రిగెడ్డ గేట్లు ముందుజాగ్రత్తగా ఎత్తివేయడంతో చుట్టుప్రక్కల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి ముఖ్యంగా నరవ నుండి సాయిగణేష్ నగర్, భగత్ సింగ్ నగర్, నాలుగు నుండి ఐదు అడుగులమేర నీరు చేరి పలు నివాసప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇల్లలోకి పాములు కప్పలు చేరడంతో రాత్రంతా ఇల్లలో పిల్లలతో బిక్కు బిక్కు మంటూ గడపాల్సి వచ్చిందని ఈప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు,అయితె మేఘాధ్రి గెడ్డ నీటి నిల్వ కెపాసిటీ అరవై ఒక్క అడుగులని నీరు అరవై అడుగులు దాటడంతో ముందస్తు చర్యగా రాత్రి రెండు గంటల సమయంలో గేట్లు ఎత్తటంతో చుట్టుప్రక్కల ప్రాంతాలు జలమయం అయ్యాయి, గతంలో ఇలాంటి పరిస్థితి వచ్చినపుడు ముందుగా ముంపు గ్రామాలకు ప్రమాదపు హెచ్చరికలు చేసెవారని ఈసారి ఎలాంటి హెచ్చరికలు లేకుండా గేట్లు ఎత్తి వేయడంవలను పలుఇబ్బందులకు గురవ్వాల్సివచ్చిందని జోనల్ కమీషనర్ చక్రవర్తి ముందు స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు, రైల్వే లేఅవుట్ సాయిగణేష్నగర్ ప్రాంతాల్లో పలు ఇల్లు జలమయమయ్యి బయటకు రావడానికి భయపడుతున్న ఎనిమిది మంది వృద్దులను గోపాలపట్నం పోలీసుస్టేషన్ ఎస్ ఐ రఘునాథ్ స్తానిక యువకుల సహకారంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు,పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ముంపుకు గురయ్యిన ప్రాంతాలను సందర్శించి స్థానికులకు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేసారు, 89వ వార్డు కార్పోరెటర్ దాడి వెంకటరమేస్, వైసిపి నాయకుడు అల్ల పైడిరాజు ముంపుకు గురైన వారికి భొజనం మంచినీల్లు ఏర్పాటు చేశారు.

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి

- పరవాడ ఎంపిపి పద్మలక్ష్మి శ్రీనువాస్, జడ్పిటిసి పియస్ రాజు
- ముత్యాలమ్మపాలెం సముద్రతీరాన్ని సందర్శించిన పైలా



పరవాడ : గులాబ్ తుపాన్ కారణంగా సోమవారం ముత్యాలమ్మ పాలెం గ్రామంలో గల సముద్రతీరాన్ని వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు పరవాడ ఎంపిపి పైల వెంకటపద్మ శ్రీనువాస్ పరవాడ జడ్పిటిసి పియస్ రాజు, సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరావు,పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు,వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, తిక్కవానిపాలెం సర్పంచ్ చేపలుమసేను, వ్యవసాయ మండలకమిటి చైర్మన్ కోనరామారావు, ఎంపిటిసిలు అర్జిల్లిదేవిరవి,సూరాడ బంగారురాజు,కోఅప్షన్ మెంబర్ మైలపల్లి అప్పన్న పర్యటించి మత్స్యకారులు పడతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి పైలవెంకట పద్మశ్రీనువాస్ మరియు జడ్పిటిసి పియస్ రాజు మాట్లడుతూ గూలాబ్ తుపాన్ దృష్ట్యా ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ప్రజలంతా ప్రభుత్వ వాతావరణ హెచ్చరికల నేపద్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలనీ ప్రజలుకు ఎంపిపి పైల వెంకటపద్మశ్రీనువాస్ మరియు జడ్పిటిసి పియస్ రాజు విజ్ఞప్తిచేసారు. సముద్రంలోనికి మరియు లోతట్టుప్రాంతాలుకు ఎవరువెళ్ళరాదు అనికోరారు.గులాబ్ తుపాన్ దృశ్యా ప్రజలు ఎవరు ఇంట్లో నుండిబయటికి రాకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బివిరాణి,ఎంపిడిఒ హేమసుందర్ రావు,ఇఒఆర్ డి పద్మజ,విఆర్వో అప్పారావు,కార్యదర్శి సోము నాయుడు మరియు మండలములో గల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గులాబ్ తుఫాన్ నకు

# ఏజెన్సీ అనంతగిరి ఘాట్ రోడ్ లో విరిగిపడిన చెట్లు





అనంతగిరి : అనంతగిరి మండలంలో నిన్న గులాబ్ తుఫాన్ కారణంగా పడిన భారీ వర్షం వల్ల ఘాట్ రోడ్ లో పలుచోట్ల పెద్ద పెద్ద చెట్లు విరిగిపడ్డాయి దీంతో ప్రయాణికులకు ఆటంకం మరియు 104 వాహనంలో పేషెంట్లను తీసుకువెళ్లే తరుణంలో కూడా ఇబ్బందులు పడ్డారు. అలాగే నిన్న సాయంత్రం ఐదు గంటల నుండి ఈరోజు ఉదయం 8 గంటల వరకు ఎడతెరిపిలేని వర్షంతో విద్యుత్ అంతరాయం తో ఫోన్ కాల్ కమ్యూనికేషన్ కూడా లేకుండా పోయింది. దీంతో అధికారులు వెంటనే స్థానిక గిరిజనుల సహకారంతో చెట్లను తీసివేయడం లోనూ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు విద్యుత్ అందించడంలో మరియు నెట్వర్క్ అందించడం లోనూ పరిష్కార చర్యలు చేపట్టారు.

# మన్యంలో భారత్ బంద్ ప్రశాంతం



పాడేరు : :మన్యంలో భారత్ బంద్ ప్రశాంతంగా కొనసాగాయి.బంద్ సందర్భంగా గిరిజన ప్రజా సంఘాల నాయకులు ఉదయం నుంచి రోడ్లపైకి చేరుకుని వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు.మన్యంలో చేపట్టిన బంద్ కారణంగా స్వచ్ఛందంగా వ్యాపారులు దుకాణాలను మూసి వేసి బంద్ లో పాల్గొని విజయవంతం చేశారు.సి ఐ టి యు, గిరిజన సంఘం ,ఎస్. ఎఫ్.ఐ సంఘాల నాయకులు జోరు వానలు సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి రోడ్లపైకి చేరుకుని బందు జయప్రదం చేశారు. బంద్ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, 300 రోజులకు పైగా రైతులు ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తున్నారని, కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతుల ఆందోళనను పట్టించుకోవడం లేదాన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోట్ బిల్లు తీసుకొచ్చిందాని, దీనివల్ల కార్మికుల కల్పించి హక్కును కోల్పోతారన్నారు. దేశంలో ప్రతిష్టాత్మకమైన కంపెనీలను ప్రైవేటుపరం చేస్తున్నారని రైల్వే, విద్యుత్, హైవే రోడ్లు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ,ఎల్ఐసి లాభాలు వచ్చే అనేక సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ఉన్నారన్నారు.గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఉన్న జీవో నెంబర్ 3 ని రద్దు చేశారని,నేటికీ పునరుద్ధరణ చేయలేదని, చట్టబద్ధత కల్పించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం అన్యాయం అన్నారు.గిరిజన తెగల మధ్య చీలికలు తీసుకొస్తున్నారని,ఎస్టీ వాల్మీకి తెగను ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ నుండి తొలగించిన నిందితులను రక్షించడం కోసమే కనీసం విచారణకు అదేశించలేదని,ఎస్సి,ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేసేవరకు ఉద్యమం నిర్వహిస్తామన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేఖంగా పోరాటం చేయాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక కోడ్ వల్ల భవిష్యత్తులో కార్మికులకు ఎటువంటి హక్కులు అమలు కావని, ప్రజల పన్నుల తో నిర్మించిన లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలు కట్టబెడుతున్నారని,ఫలితంగా ఉపాధి కోల్పోవడం జరుగుతుందని, ప్రజల సంపదను కార్పొరేట్ కంపెనీలు కట్టబెడుతున్నారని, నూతన విద్యా విధానం తీసుకొచ్చి విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారన్నారు.

.కరోన కాలంలో ప్రతి పేద కుటుంబానికి నెలకు 7500 రూపాయలు ఇవ్వాలని, పెంచిన పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ధరలు అదుపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సుందర్ రావు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ప్రభుదాస్,ఉపాధ్యక్షుడు రాజశేఖర్, చలపతి, సత్యారావు,వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు.

## కుండపోతగా కురుస్తున్న వర్షం పట్ల

# ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి



విశాఖపట్నం : గులాబ్ తుఫాన్ ప్రభావంతో నగరంలో ఈదురుగాలులతో కుండపోతగా కురుస్తున్న వర్షం పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు కోరారు. వార్డులో పర్యటించి ప్రజలకు తగిన జాగ్రత్తలు, సూచనలు చేసారు.అవసరం లేకుండా ఎవ్వరూ బయటకు రావద్దని సూచించారు.కరోనా పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశ ముందని చిన్నపిల్లలు,వృద్దుల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని కోరారు.కాచి వాడకట్టిన మంచి నీరు తీసుకోవాలని,ఎవరి ఆరోగ్యంపై వారు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఏదయినా అత్యవసరమైతే తనను సంప్రదించవచ్చని తాను ఇరవైనాలుగు గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని కందుల నాగరాజు తెలిపారు.తుఫాను ప్రభావానికి తెగిపడే విద్యుత్ వైర్లను,విద్యుత్ స్తంభాలను తాకవద్దని కోరారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ బాక్సింగ్ పోటీలలో

# చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల ఘనత

- బంగారు పతకాలు కైవసం - జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక




జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు తో కోచ్ గణేష్

చోడవరం : ఈ నెల 26న రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి ఉషు బాక్సింగ్ ఛాంపియన్షిప్ జూనియర్ పోటీల్లో చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు తమ సత్తాను చాటి బంగారు బహుమతులు అందుకున్నారు.60 కిలోల విభాగంలో వై గోపీచంద్, 56 కిలోల విభాగంలో ఎం లక్ష్మణ్ బంగారు పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలవడంతో అక్టోబర్ 20వ తేదీన బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు గణేష్ తెలిపారు.

విజేతలను జాతీయ స్థాయి నిర్వాహకులు మోహన్, వెంకటేష్ తదితరులు అభినందించారు.

గ్రామీణ ప్రాంతంలోని పేద యువకులు ప్రతిభను వెలికితీసేందుకు గణేష్ డిఫెన్స్ అకాడమీ కృషి చేస్తుందని, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వారికి దాతలు ప్రోత్సహించి, వారు మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరించాలని కోరారు.

# చోడవరంలో బంద్ ప్రశాంతం




చోడవరం:- కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం జరిగిన భారత్ బంద్ చోడవరం లో ప్రశాంతంగా ముగిసింది. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనురు మల్లు నాయుడు, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు, సిపిఐ, సిపిఎం వామపక్షాల నాయకులు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులతో పాటు, రెడ్డిపల్లి అప్పలరాజు, ఎస్ ఎఫ్ ఐ నాయుడు, జి.వరలక్ష్మి, టిడిపి నాయకులు, వామపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గులాబ్ తుఫాన్ వర్షానికి

# కొట్టుకుపోయిన రాయపు రాజుపేట తాత్కాలిక కాజ్వే

నిలచిపోయిన రాకపోకలు



భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రాయపురాజుపేట కాజ్వే

చోడవరం : గులాబ్ తుఫాన్ కారణంగా శనివారం రాత్రి నుండి నుండి కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రాయ పు రాజుపేట ఎర్రగడ్డ పై తాత్కాలికంగా వేసిన కాజ్వే కొట్టుకు పోయింది. దీంతో అంబేరుపురం - రాయ పు రాజుపేట గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి లో పాదచారుల, వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దశాబ్ద కాలం క్రితం ఎర్రగడ్డ పై ఉన్న వంతెన కొట్టుకు పోవడంతో అప్పటి నుండి దఫ దఫాలుగా తాత్కాలిక కాజ్వే నిర్మాణం చేపట్టడం, భారీ తుఫాను వచ్చిన ప్రతిసారి కొట్టుకు పోతుండడం జరుగుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శాశ్వత ప్రాతిపదికన ఎర్రగడ్డ పై వంతెన నిర్మాణం చేపట్టాలని రాయ పు రాజుపేట సర్పంచ్ బొడ్డేడ రామునాయుడు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఫుట్ పాత్ ల పై జీవనం సాగించే..

నిర్భాగ్యులకు.. పండ్లు, వస్త్రాలు పంపిణీ..



విశాఖపట్నం : తుఫాన్ నేపథ్యంలో.. ఫుట్ పాత్ ల పై జీవనం సాగించే..నిర్భాగ్యులను ఆదుకోవడం కోసం.. వన్టౌన్లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమం చేపట్టింది.

వర్షాల కారణంగా.. వారు ఆహారానికి, వస్త్రాలకు ఇబ్బంది పడతారని, మంచి వారికి పండ్లు వస్త్రాలు అందజేసింది.. డి.ఎస్.అగర్వాల్, అల్లుమల్లు సోంబాబు, ఇతర సంస్థ సభ్యులందరూ కలిసి నగరంలోని పలు ప్రాంతాలకు.. వెళ్లి వారికి పండ్లు వస్త్రాలు అందజేశారు.

## కొయ్యూరు మండల కేంద్రంలో భారత్ బంద్ విజయవంతం




కొయ్యూరు : భారత్ బంద్‌లో భాగంగా కొయ్యూరు మండల కేంద్రంలో రైతాంగ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారులకు దారాదత్తం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాల నుండి దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కొయ్యూరులో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన డిమాండ్స్ రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాలని, రైతులకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి, పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, మోని టై జేషన్ పైపు లైన్ ఆపాలి. నిరుద్యోగులు అందరికీ ఉపాధి కల్పించాలన్నారు. స్కీం వర్కర్స్ అందరికీ కనీస వేతనం 21 వేలు రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పని 200 రోజులు పని కల్పించి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, ఏజెన్సీలో జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని, గెజిట్ నుండి వాల్మీకి తెగను తప్పించిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తే, కొనసాగిస్తే, ప్రజాపోరాటాలతో మూల్యం చెల్లించుకోక తప్పదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.సూరిబాబు, వై.అప్పలనాయుడు, కుప్పా నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు సాగిన బుజ్జిబాబు, గూడెం లక్షణరావు, జనసేన పార్టీ నాయకులు సాగిన బుజ్జి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కూలిపోయిన ఇంటి గోడ



కొయ్యూరు : కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీలో గల జాజులబంద గ్రామంలో గులాబ్ తుపాన్ కారణంగా పాంగి రామారావు సన్నాఫ్ సుబ్బారావు గడ్డి ఇల్లు రాత్రి భార్య, పిల్లలు నిద్రిస్తున్న సమయంలో గోడ పడిపోయింది.పెద్దగా అరవగా ప్రక్క ఇంటివారు వచ్చి పిల్లలను తీశారు. ప్రమాదం ఏమి జరగలేదు. తినడానికి ఉంచుకున్న.. రాగులు, సామలు. కొద్దిగా తడిసిపోయాయి. పూరిగుడిసె పూర్తిగా కూలి పోయింది. రెవిన్యూ అధికారులు పరిశీలించి బాధితుడికి నష్ట పరిహారం, ఇల్లు, ఇవ్వాలని సిపిఎం పార్టీ నాయకులు మగ్రి వెంకటరావు, గెమ్మెలి లక్ష్మణరావు, వై.అప్పలనాయుడు కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్



కొయ్యూరు : గులాబ్ తుఫాన్ నేపద్యంలో రానున్న మూడు రోజులు ఉద్రిక్తత పెరుగుతున్న నేపథ్యంలో గిరిజన ప్రజలంతా ఇళ్లనుండి బయటకు రావద్దని, సురక్షిత ప్రాంతాలను ఆశ్రయించాలని కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తుఫాన్ తీవ్రత మరి కొన్ని గంటల్లో 75 నుంచి 80కిలో మీటర్ల వేగంతో తీరం దాటనుండగా, కొండ లోతట్టు ప్రాంతాల దిగువన ఉన్న గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే కొయ్యూరు మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయితి సెక్రటరీలు, గ్రామ వాలంటీర్లు, పోలీస్ వారు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మాకవరపాలెం బంద్ పాక్షికం



మాకవరపాలెం : రైతాంగ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాల నుండి దేశాన్ని కాపాడుకుందామని భారత్ బంద్ మాకవర పాలెంలో ప్రశాంతంగా జరిగింది.

అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూతపడ్డాయి. ముందస్తుగా వ్యాపారులు దుకాణాలు మూసి వేసి బంద్ పాటించారు. బ్యాంక్‌లు మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి పాలుపర్తి తాతబ్బాయి. రైతు సంఘం నాయకుడు సత్యనారాయణ, మహిళా సంఘం నాయకులు వి.భవానీ, వ్యవసాయ కార్మిక సంఘం ఎర్రినాయుడు, మహిళా సంఘం నాయకులు కోలా లక్ష్మి, మండల సిపిఐ సభ్యులు టి.శివసాయి, సిహెచ్.సత్తిబాబు అప్పారావు పాల్గొన్నారు.

## మహిళపై కూలిన చెట్టు

గొలుగొండ : గొలుగొండ మండలం సాలికమల్లవరం గ్రామంలో సోమవారం ఉదయం చెట్టు పడి ఓ మహిళ తీవ్రంగా గాయ పడింది. వర్షంతో పాటు వీస్తున్న గాలులకు గ్రామంలో మంచి నీటి బోరు వద్ద నీరు పడుతున్న పెదిరెడ్ల లక్ష్మిపై చెట్టు పడింది. దీంతో లక్ష్మి కాలికి తీవ్ర గాయం అయింది. చికిత్స కోసం లక్ష్మిని ఆసుపత్రికి తరలించారు.

## గురుకుల కళాశాలను సందర్శించిన జడ్పిటిసి



గొలుగొండ : గొలుగొండ గురుకుల పాఠశాలలను జడ్పిటిసి సుర్ల గిరిబాబు సోమవారం సందర్శించారు. విద్యార్థులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పరిస్థితులను ప్రిన్సిపల్ ప్రేమారావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ సర్పంచ్ బుజ్జి, ఉప సర్పంచ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## ముత్యాలుకు లైఫ్ సేవర్ అవార్డు

మాకవరపాలెం : కోవిడ్ సమయంలో ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న రోగులకు సేవలందించిన మాకవరపాలెం గ్రామానికి చెందిన గెంజి ముత్యాలుకు లైఫ్ సేవర్ అవార్డు లభించింది. ముత్యాలు రక్తదాన శిబిరాల నిర్వహణ, తదితర సేవా కార్యక్రమాల్లో ముందుంటాడు.

ఈ నేపథ్యంలో కోవిడ్ సమయంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారికి దాతలను సమకూర్చి అనేక మందికి సేవలందించాడు. ఈ సేవలకు గుర్తింపుగా ముత్యాలుకు విశాఖలో బ్లడ్ అండ్ ప్లాస్మా డోనర్స్ క్లబ్ సంస్థ నుంచి లైఫ్ సేవర్ అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ నిరంతరం సేవే లక్ష్యంగా పని చేస్తానన్నాడు.

## ముంపునకు గురైన పట్టణ ప్రాంత ప్రజలకు ఆహార పొట్లాలు పంపిణీ

### 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : 35 వార్డు పూర్ణా మార్కెట్ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం ప్రసాద్ గార్డెన్స్ పండ వీధి వేలం పేట కళ్లు పాకలు ప్రాంతాల్లో గులాబ్ తుపాను వర్షం కారణంగా ముంపునకు గురైన ఇళ్లు లో వంట ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి ఆకలి బాధ అర్థం చేసుకుని వెంటనే బిరియ్యాని పెకేట్టెలు ముంపునకు గురైన వాళ్ళకి 35 వ వార్డు లో వర్షం నీరు వలన ముంపు కు గురైన ప్రాంతాల్లో పంపిణీ చేశారు సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జివియంసి అధికారులకు ఆదేశించారు ఇబ్బందులను గుర్తించి వ ప్రజలు ఎదుర్కొం టున్న వర్షం నీరు సమస్య పరిష్కారం చేశారు రేపు రాబోయే రుగ్మతలు ను దృష్టిలో ఉంచుకుని జివియంసి వారు బ్లీచింగ్ సోడి యం హైపోక్లోరైట్ ద్రావణం కూడా ఉదయం నుంచి చల్లలని జివియంసి ధికారులు ను కోరారు ప్రజలు సంతోషం గా ఉండాలని అన్నారు మన విల్లూరి భాస్కర రావు

## పరవాడలో బంద్ ప్రశాంతం



పరవాడ: భారత్ - బంద్ “ సందర్భముగా పరవాడ మండలం వెన్నెల పాలెం జంక్షన్ లో రాస్తా రోకో చేసారు.ఈసందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నామాట్లాడుతూ రైతాంగ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలనిఅన్నారు. పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి అని కోరారు, విశాఖ ఉక్కు ప్రైవేట్ కరణ ఆపు చేయాలనీ అన్నారు.విద్యుత్ బిల్లులు రద్దు చేయాలనిఅన్నారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు రక్ష కొరకు చట్టం తేవాలి అని అన్నారు, ప్రభుత్వం సంస్థలు ప్రైవేట్ కరణ, కార్పొరేటీకరణ మొనిటైజేషన్ పైప లైన్ ఆపు చేయాలనీఅన్నారు.ఉపాధి వేతనాలు కులాలు వారిగా చెల్లింపులు రద్దు చేయాలని అన్నారు,రైతులకు గిట్టబాటు ధరలు కలిపించ్చాలి అని కోరారు.

## పాటల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ



భీమునిపట్నం : కీర్తిశేషులు ఎస్ పి బాల సుబ్రహ్మణ్యం ప్రధమ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ రెండవ వార్డ్ చిల్ల పేట లో ఎస్ ఎస్ ఎం ఎల్ సి ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వాహకులు అడిదం సన్యాసి రాజు, సరగడ శివాంజనేయ రెడ్డి, చిల్ల సూరిబాబు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. హించారు. ఈ పోటీల్లో ఉప్పాడ కు చెందిన దేవుల పల్లి రామారావు మొదటి స్థానం ,చిట్టి వలస కు చెందిన చేట్ల రమేష్ కు రెండవ స్థానం,సాగర్ నగర్ కు చెందిన వూడికల బంగారురాజు కు మూడవ స్థానం కైవసం చేసుకున్నారు. వీరికి జీ వి ఎం సి భీమిలి జోన్ కమీషనర్ ఎస్. వి రమణ , సి.ఐ జి. వి రమణలు మొదటి విజేతకు మూడు వేలు నగదు , రెండవ విజేతకు రెండు వేలు నగదు మెమెంటో మూడవ విజేతకు వెయ్య రూపాయలు నగదు మేమొంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డ్ వై సి పీ సీనియర్ నాయకులు అక్కరమాని రాము నాయుడు , రెండవ వార్డ్ వై సి పీ సీనియర్ నాయకులు చిల్ల కరుణాకర్ రెడ్డి, చిల్ల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

### టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు డిమాండ్



భీమునిపట్నం : సేవ్ ఇండియా - మోడీ హఠావో నినాదంతో దేశ వ్యాప్తంగా ఉన్న 500 పైగా రైతు సంఘాలు భారత్ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం సూచనలు మేరకు భీమిలి పెద్ద బజార్, చిన్న బజార్ జంక్షన్ లో టిడిపి భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో వామపక్ష నాయకులతో పాటు టిడిపి పార్టీ నాయకులు, కార్య కర్తలు బంద్ లో పాల్గొని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, మద్యం దుకాణాలు, వ్యాపార సంస్థల మూసి వేయించారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు చట్టాలు అన్ని వర్గాల అన్నదాతలను మోసం చేసేవిధంగా ఉన్నాయని, దేశ వ్యాప్తంగా ఢిల్లీతో సహా అన్ని రాష్ట్రాల్లో రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని అన్నారు. న్యాయమైన రైతుల సమస్యలకు పరిష్కారం చూపవలసిన ప్రభుత్వాలు తిరిగి రైతులను అరెస్టులు చేసి , లాఠీ చార్జీలు చేసిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ పోర్టులను ప్రైవేటీకరణ చేయడం వలన స్మగ్లింగ్ ఎక్కువై దేశ భద్రతకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. ఆర్థిక నేరస్తులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం బ్యాడ్ బ్యాంకులను ఏర్పాటు చేసిందని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం మొండిగా ఆలోచిస్తుందని అన్నారు. ఇలాంటి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు పట్ల దేశ వ్యాప్తంగా రైతులు, ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నా కేంద్ర ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని అన్నారు. సి.ఐ.టి.యు. జిల్లా అధ్యక్షులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ దేశం సస్యశ్యామలమైనదిగా ఉందంటే దానికి కారణం రైతులేనని అన్నారు. అలాంటి రైతులు కష్టపడి పండించే పంటకు గిట్టుబాటు ధరను నిర్ణయించుకొనే అవకాశం లేకుండా అంతా కార్పొరేట్ రంగాల చేతులో దేశం ఉండేవిధంగా నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే చమురు ధరలు అయిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి రైతులకు మేలు చేసేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, గండిబోయిన పోలిరాజు, వాసుపల్లి వంశీ సి.ఐ.టి.యు. భీమిలీ మండల అధ్య క్షులు ఎస్.అప్పలనాయుడు, సి.పి.ఐ.జిల్లా సమితి సభ్యులు దుంప శ్రీను, జే.రాజు, .పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ‘రన్ వే’ పై నిలిచిన వర్షపు నీటిని యుద్ధ ప్రాతిపదికన మోటర్లతో తొలగించండి



విశాఖపట్నం : విశాఖపట్నం విమానశ్రయంలో “రన్ వే” పై నిలిచిన వర్షపు నీటిని యుద్ధప్రాతిపదికన మోటర్లతో తొలగించాలని జిల్లా కలక్టరు డాక్టర్ అన్నం మల్లిఖార్జున, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. సోమ వారం వారిరువురూ విశాఖపట్నం విమానాశ్రయాన్ని సందర్శించి “రన్ వే” పై నిలిచిన నీటిని పది మోటార్లను ఉపయోగించి వర్షపు నీటిని సాయంత్రానికి తొలగించి “రన్ వే”ను సిద్ధం చేయాలని ప్రధాన ఇంజినీరును ఆదేశించారు. మేఘాద్రిగెడ్డ నుండి వస్తున్న వరద నీటిని విమానశ్రయం వైపు రాకుండా సముద్రం లోనికి వెళ్ళే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. “గులాబ్” తుఫాన్ వలన నగరంలో పలు చోట్ల చెట్లు కొమ్మలు ఈదురు గాలులకు పడిపోయినందున వాటిని వెంటనే తొలగించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. గెడ్డలు, భూగర్భ డ్రైనేజి నాళాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటి ద్వారా వర్షపు నీరు పోయే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. కొండవాలు ప్రాంత ప్రజలను, ముంపుల్ల ప్రాంతం ప్రజలకు అప్రమత్తం చేసి, వారిని పునరావాస కేంద్రాలకు తరలించమని వారికి కావలసిన భోజనం, వసతి, త్రాగు నీరు అందించాలని తెలిపారు.

## గులాబ్ తుఫాన్ కారణంగా నిరాశ్రాయు యాచకులకు అల్పాహారం



భీమునిపట్నం : తగరపువలస పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరాశ్రాయులు, యాచకులకు సుమారు 50మందికి జాతీయ మానవ హక్కుల సమాఖ్య తరుపున.సీనియర్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ (డిస్టర్ మానేజ్మెంట్ కమిటీ) అల్పాహారం పంపిణీ చేశారు.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాం

- ఏపీఈపీడీసీఎల్ సిఎండి కె.సంతోషరావు
- సంస్థ ఉద్యోగులు, సిబ్బంది శాయశక్తులా శ్రమించారని కితాబు



కె.సంతోషరావు, సిఎండి, ఏపీఈపీడీసీఎల్

విశాఖపట్నం : 'గులాబ్' తుపాను ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించామని ఈపిడిసీల్ సీ ఎండీ కె. సంతోషరావు పేర్కొన్నారు. సంస్థ సిబ్బంది రేయింబవళ్ళు కష్టపడి అతి తక్కువ సమయంలో పునరుద్ధరించగలిగారన్నారు. ముఖ్య మంత్రివర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, ఇంధనశాఖ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఇంధనశాఖ కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ ఆదేశాలమేరకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పునరుద్ధరణ చర్యలు త్వరితగతిన పూర్తి చేసామన్నారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5 జిల్లాల్లో 103 మండలాల్లో 3821 గ్రామాల్లో 13,70,415 సర్వీసులకు విద్యుత్తు అంతరాయం ఏర్పడిందన్నారు. నెలకొరిగిన విద్యుత్ స్తంభాలను, తెగిపడిన విద్యుత్ తీగలను, పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్లను సరిచేయటం జరిగిందని వినియోగదారుల నుండి టోల్ ఫ్రీ నెంబరు 1912కు, కంట్రోల్ రూమ్ నెంబర్లకు వచ్చిన ఫిర్యాదులను కాల్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి సిబ్బందికి త్వరితగతిన తెలియజేయటం ద్వారా తక్కువ సమయంలో విద్యుత్తును పునరుద్ధరించగలిగామన్నారు. ఈ వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5 జిల్లాల్లో మొత్తంగా రూ. 7.39 కోట్ల నష్టం సంభవించగా అందులో ప్రధానంగా శ్రీకాకుళం జిల్లాలోనే రూ.5.03 కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. 33/ 11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్లు 380 దెబ్బతినగా 376 పునరుద్ధరించామని, 33కెవి ఫీడర్స్ 276 కి 270, 11కె వి ఫీడర్స్ -1623 కి 1448, 33కెవి పోల్స్- 107 కి 87, 11కెవి పోల్స్ - 1120 కి 588, ఎల్టీ పోల్స్-1719 కి 810, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్స్-678 కి 290, 33కెవి లైన్స్-10 కిలోమీటర్స్ కి 7, 11 కెవి లైన్స్ -51.19 కిలోమీటర్స్ కి 39.34, ఎల్టీ లైన్స్ -66.58 కిలోమీటర్స్ కి 45.50, సర్వీస్ కనెక్షన్స్ -11,26,959 కి 10,24,306, వ్యవసాయ కనెక్షన్లు -4,767 కి 1263 సర్వీసులను అతి తక్కువ సమయంలో 213 ప్రత్యేక బృందాలతో పునరుద్ధరించినట్లు వెల్లడించారు. మిగిలిన వాటిని సోమవారం రాత్రికి పూర్తి స్థాయిలో విద్యుత్తు సరఫరాను పునరుద్దరించేలా చర్యలు చేపట్టాలని ఎస్ఈలకు ఆదేశాలిచ్చామని సిఎండి వివరించారు. వర్షాల ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పాడైపోయిన ట్రాన్సఫార్మర్ల పట్ల వినియోగదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని, విద్యుత్తు అంతరాయాలు వాటికి సంభందించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912కు, కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లు - కార్పోరేట్ ఆఫీసు 9440816373, 8331018762, సిజీఎం ఆపరేషన్స్ 9440812567, జిఎం కాల్ సెంటర్ 9440814206, శ్రీకాకుళం 9490612633, పాలకొండ 7386764579, టెక్కలి 6305107900, విజయనగరం 9490610102, బొబ్బిలి 9492666989 / 9490610121, పార్వతీపురం 9440814205, విశాఖపట్నం 7382299975, అనకాపల్లి 9885262424, నర్సీపట్నం 9491030714, పాడేరు 9490610026, సంభందిత సెక్షన్ కార్యాలయాలకు తెలియజేయవచ్చన్నారు.




ఈరెక్షన్ అఫ్ 6.3 ఎల్ వి / ఎల్.టీ లైన్ ఇన్ గోనెపాడు (వి ) సరుబుజ్జిలి సెక్షన్



రిక్టిఫికేషన్ వర్క్స్ ఏఎస్ కోకోనట్ ట్రీ ఫాలెన్ ఆన్ ది 33 కేవీ లైన్ ఏట్ రానస్థలం (మా)



33 కెవి పిన్ ఇన్సూలేటర్స్ రీప్లేసిమెంట్ బిట్వీన్ యూ. మెట్ట ఎస్ఎస్ టూ సంతకవిటి ఆన్ పాలకొండ - బలిజిపేట ఫీడర్

# గులాబ్ తుఫాన్ భీభత్సమ్.....
# అతలా కుతలం గాజువాక ప్రాంతం...



గాజువాక : బంగాళాఖాతంలో ఏర్పడిన గులాబ్ తుఫాన్ గాజువాకను అతాలాకుతలం చేసింది. ఆదివారం ఉదయం ప్రారంభమైన గులాబ్ ప్రభావం సోమవారం వరకూ కొనసాగుతూనే ఉంది. విశాఖలో కనివినీ ఎరుగని రీతిలో భారీ వర్షం పడింది. దీంతో పలు లోతట్టు ప్రాంతాలు, కొండవాలు ప్రాంతాల్లో జనం అల్లాడిపోయారు. చాలా ప్రాంతాలలో ఇళ్లల్లోకి నీరు చేరింది. ఆదివారం రాత్రి తొమ్మిది గంటల నుంచి గాలుల ఉధృతి మరింత పెరిగింది. గాజువాకపెదగంట్యాడ తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. వీఆర్వోలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండడంతో మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీచేశారు. అంతేకాక ఆయా ప్రాంతాల్లో పోలీసులు గస్తీ ఏర్పాటుచేశారు. యారాడ సముద్ర తీర ప్రాంత గ్రామాల ప్రజలకు ఇబ్బందులు వస్తే సహాయం ప్రభుత్వ అధికారులు, పోలీస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. ముంపు ప్రాంతాలను సందర్శించిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ప్రజలకు ధైర్యం చెబుతూ అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా

ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.

గులాబ్ తుఫాన్ ప్రభావంతో గాజువాక నియోజకవర్గం లో ఆదివారం నుంచి ముసురు వాతావరణం నెలకొంది. ఎడతెరిపిలేకుండా జల్లులు పడుతుండడంతో సాధారణ జనజీవనానికి ఆటంకం, కొండవాలు ప్రాంత వాసులు ప్రాణాలను అరచేత పట్టుకొని ఆసరా కోసం ఎదురుచూస్తున్నారు. ప్రదానంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. షీలానగర్, గాజువాక, పెదగంట్యాడ, గంగవరం, అగనంపూడి తదితర ప్రాంతాలు జలమయంతో పాటు ఇంట్లో కి నీరు చేరడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. పెదగంట్యాడ మండలం బర్మాకాలనిలో గెడ్డ ప్రమాదకరంగా మారింది. హెచ్ .బి.కాలని, బర్మాకాలని, డైరికాలని, రిక్షాకాలని, రామచంద్రానగర్ జలమయం అయ్యాయి. అదికారులు పట్టించుకోలేదని ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. తినడానికి అదికార యంత్రాంగం ఎర్పాటు చేయాలని వేడుకుంటున్నారు. ఇదిలావుంటే ఎంత మేర ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగిందో తెలియవలసి ఉందని అధికారులు తెలిపారు. గ్రామసచివాలయ సిబ్బంది ఎక్కడికక్కడ పరిస్థితి ని సమీక్షిస్తున్నారు చాలా ప్రాంతాల్లో

రహదారులపై వర్షం నీరు భారీగా చేరింది. చెరువుల్లా ప్రధాన రహదారులు కనిపించాయి. మురుగు కాలువలు పొంగి



ప్రవహించాయి. జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గాజువాక ను పూర్వ స్థితికి తీసుకొచ్చేందుకు అటు అధికారులు, ఇటు ఎమ్మెల్యే నాగిరెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పారిశ్రామిక ప్రాంతం జలమయం..... నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలోని పలువార్డులలో గులాబ్ తుఫాన్ తో జలమయం అయ్యాయి. కొండచర్యలు విరిగి జానజీవనం స్తంభించింది విద్యుత్ అంతరాయముతో స్థానికులు పలు ఇబ్బందులకు లోనయ్యారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పూర్తిగా జలదిగ్బంది అయ్యింది. స్టేషన్లో కి నీరు చేరడంతో కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడింది. అయితే జీవీఎంసీ, ఏపీ ఇ పి డి సి ఎల్ అధికారులు సకాలంలో స్పందించి పరిస్థితి ని చక్కబెట్టారు. ప్రాంతాన్ని సందర్శించిన పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు ప్రజలు అప్రమత్తం గా ఉండాలని హెచరించారు. బాధితులకు అండగా అధికారులు, ప్రభుత్వం నిలవాలని వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా
# 98వ వార్డు లో టీడీపీ వామపక్షాలు బంద్



సింహాచలం : కేంద్రప్రభుత్వ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టెడన్నం పెట్టిన రైతులను మోసం చేసి కార్పొరేట్ వర్గాలు కడుపు నింపే చట్టాలకు వ్యతిరేకంగా 98 వ వార్డు తెలుగుదేశం పార్టీ మరియు వామపక్షాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ గారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కేంద్ర ప్రభుత్వం అనుసరస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ప్రజలపై భారాలు విద్యుత్ ప్రైవేటు బిల్లు ను రద్దుచేయాలని తెలిపారు 98 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా ఆపాలని పెరుగుతున్న నిత్యావసర వస్తువులు రేట్లను తగ్గించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడవివరం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రాజనాల సత్య రావు, 98 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పట్నాల ధర్మా, వామపక్షాల నాయకులు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు సతివాడ శంకర్రావు, వార్డు బిసి సెల్ అధ్యక్షులు %స్త్ర% వెంకటరమణ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బంతి శ్రీను, తాలాడ రాంబాబు తిరుపతి శ్రీను, మజ్జి చంద్ర బున్ని బంటుపల్లి రామకృష్ణ, టి నరసింహమూర్తి రాజు బూర్ల అప్పలరాజుశివరామకృష్ణ, పిల్ల గోపి భోగ వరపు రాంబాబు సీఐటీయూ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# వాగులో చేపలు పట్టడానికి వెళ్లిన బాలుడు గల్లంతు

గాజువాక : చేపలు పట్టడానికి వెళ్లిన విద్యార్థుల్లో ఒకరు సోమవారం గల్లంతయ్యారు. స్టీల్ ప్లాంట్ సుందరయ్య కాలనీ బ్రిడ్జి కిందవాగులో చేపలు పట్టడానికి ముగ్గురు పిల్లలు వెళ్లారు. ఆ వాగులో పడి 14 సంవత్సరాల బాలుడు గల్లంతయినట్టు సమాచారం. అయితే దీని పై పూర్తి వివరాలు ఇంకా అందాల్సి ఉందని అధికారులు తెలిపారు.

# 70 వ వార్డులో ఎంఆర్ఓ పర్యటన

గాజువాక : 'గులాబ్' తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గాజువాక నియోజకవర్గ పరిధి 70 వార్డు ఎల్ బి ఎస్ నగర్ లో కొండ చరియలు విరిగి పడిన ప్రాంతాన్ని, ఎల్ వి నగర్‌లో నీట మునిగిన ప్రాంతాన్ని గాజువాక ఎమ్మార్వో లోకేశ్వర రావుతో కలిసి జివిఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ మరియు 70 వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు పర్యటించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

## పెదముషిడివాడ సర్పంచ్ కుమారుడు కబడ్డీ అప్పారావు



పరవాడ : బంగాళాఖాతంలో ఏర్పడిన గులాబ్ తుఫాన్ కారణంగా పెదముడిడివాడ పంచాయతీ పచ్చి గొరువానిపాలెం గ్రామంలో ఒక రేకులఇల్లు కూలిపోంది, అ సంఘటనా స్థలాన్ని పెదమునిడివాడ గ్రామ సర్పంచ్ పల్లా నాగమణి కుమారుడు కబడ్డీ అప్పారావు సందర్శించారు.

నష్టపోయిన కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసు కుంటామనీ బరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ప్రసన్నకుమార్ , వైస్ సర్పంచ్ అలమండ నారాయణ మరియు పలువురు నాయకులు తథితర్లు పాల్గొన్నారు.

# ధర్మపథం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్



తాడేపల్లి: దుర్గగుడిలో ధర్మపథం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ధర్మ ప్రచారం కోసమే ప్రత్యేకంగా ధర్మపథం కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం మొదలుపెట్టింది. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధర్మపథం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో దేవాదయశాఖమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గులాబ్ తుఫాన్ నేపథ్యం లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి





విశాఖపట్నం : గులాబ్ తుఫాన్ నేపథ్యం లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున సూచించారు. ఆదివారం రాత్రి నుండి భారీ వర్షాలు పడుతున్నందున, లోతట్టు ప్రాంతాలు పెందుర్తి మండలంలో అప్పలనరసయ్య కాలనీ, చినగదిలి రామకృష్ణాపురం లలో జిల్లాకలెక్టర్ మల్లిఖార్జున, జీవీఎంసి కమీషనర్ జి సృజన ముంపు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పర్యటించారు. పెందుర్తి మండలం 94 వార్డ్ కు చెందిన డీ భవాని(37సం) ఇంటి వద్ద రాళ్లు మీద పడటం తో మృతి చెందడం జరిగిందని తెలియగానే జిల్లా కలెక్టర్ వెంటనే సంబంధిత బాధిత కుటుంబాన్ని పరామర్శించి నాలుగు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు.



## వర్షాలు తగ్గే నంత వరకు దర్శనాలు వాయిదా వేసుకోండి : ఈ ఓ



సింహాచలం : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈదురు గాలులవల్ల ఘాట్ రోడ్ లో ఒకటి రెండు చోట్ల పడ్డ బండ రాళ్లు జారిపడి రోడ్డు పైకి చేరాయి దీనివలన కొంతసేపు ఘాట్ రోడ్డు పై రాకపోకలను ఆపేశారు అనంతరంరాళ్ళను తొలగించారు ఈ సందర్భంగా సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు మినహా మిగతావారు స్వామి దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని సొంత వాహనాలపై వచ్చేవారు జాగ్రత్తగా చూసి నడపవలెనని కొండపైన మెన్యూవల్ గా టికెట్స్ అమ్ముతున్నారని తుఫాను కారణంగా విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయి భక్తులు సహకరించాలని ఈ ఓ సూర్య కళ కోరారు.

హిడెన్ స్ప్రౌట్స్ స్కూలుకు ప్రత్యామ్నాయం

## జీవీఎంసీ ప్రయత్నిస్తుంది

- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన



విశాఖపట్నం : హిడెన్ స్ప్రౌట్స్ మానసిక వికలాంగుల స్కూలుకు ప్రత్యామ్నాయ భవనం ఏర్పాటు కు జివిఎంసి ప్రయత్నం చేస్తుందని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. జివిఎంసికి చెందిన పార్కులో ఎటువంటి అనుమతులు లేకుండా అనధికార నిర్మాణాలు కట్టడం వలన హిడెన్ స్ప్రౌట్స్ మానసిక వికలాంగుల స్కూలు పై స్థానిక ప్రజల నుండి చాలా ఫిర్యాదులు అందాయని, అందువలన అక్రమంగా నిర్మించిన భవనంలను తొలగించడమైనది అని, స్కూల్ యాజమాన్యం, మానసిక వికలాంగుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మానవతా దృకృథంతో వారికి ఎంవిపి కాలనీలో కమ్యూనిటీ హాలును పరిశీలించామని, కానీ స్థానిక ప్రజల నుండి అభ్యంతరాలు రావడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఎంవిపి కాలనీ, పెదవాల్తేరులో జివిఎంసి ప్రాథమిక పాఠశాలలను పరిశీలించామని, స్కూల్ కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం తెలిపారని, హిడెన్ స్ప్రౌట్స్ స్కూలు యాజమాన్యం కూడా పరిశీలించి అక్కడ విద్యార్థులకు వసతులు సరిపోవని తెలిపారని, హిడెన్ స్ప్రౌట్స్ స్కూల్ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ మార్గం జివిఎంసితో పాటు హిడెన్ స్ప్రౌట్స్ స్కూల్ యాజమాన్యం కూడా ప్రయత్నించాలని జివిఎంసి కమిషనర్ తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డ్ ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయనకు మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ ఛైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు మరియు అంతకాపల్లి ఎంపిటీసీ చొక్కాకుల గోవింద,



అంధ్రప్రదేశ్ మారిటైం బోర్డ్ ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువతో సత్కరించి, పుష్ప గుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు,వార్డ్ నాయకుడు బళ్లా శ్రీను.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కె.కె.రాజు పర్యటన


- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు, అధికారులకు సూచన



మద్రిపాలెం : గులాబ్ తుఫాన్ నేపథ్యం లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు తెలిపారు. సోమవారం ఉత్తర నియోజకవర్గంలో గల ముంపు ప్రాంతాలు మరియు కొండవాలు ప్రాంతాల్లో మరియు పునరావాస కేంద్రాలలో పర్యటించారు గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొండచరియలు విరిగి ఇళ్ల మీద పడడంతో నిరాశ్రయల కుటుంబ సభ్యులను పరామర్శించి వారిలో ధైర్యం నింపి అధికారులను అప్రమత్తం చేసి సమీప ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాల్లో వారికి ఆహార వసతి ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.51వార్డు మాధవ స్వామి కళ్యాణ మండపంలో ఉన్న తుఫాను బాధిత ప్రజలను పరామర్శించి అక్కడ సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు.

53 వ వార్డులో నరేంద్ర నగర్ లో గోడకూలి ఇంటి ముందు ఉన్న 16 మోటారు వాహనాలు మీద పడిపోయింది.

అక్కడ ప్రజలకు ఇబ్బందికర స్థితిలో ఉన్నందున వారి వద్దకు వెళ్ళి మాట్లాడి వారిలో ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు వావిలపల్లి ప్రసాద్,51,53 వార్డుల కార్పొరేటర్లు రెయ్యి వెంకట రమణ,బర్కత్ అలి,53వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,భగాతి విజయ్,షేఖ్ బాబీ, రామ లక్ష్మి,దమయంతి, సూర్య, వరలక్ష్మి,శివాజీ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# గాజువాక లో ప్రశాంతంగా 'భారత్ బంద్'




గాజువాక : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలను నిరసిస్తూ నిర్వహించిన భారత్ బంద్ కు మద్దతు తెలుపుతూ సోమవారం పాత గాజువాకలో నిర్వహించిన భారత్ బంద్ ప్రశాంతంగా ముగిసింది. గాజువాక ప్రధాన కూడలిలో రాస్తా రోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎండగట్టారు. పాతగాజువాక నుంచి కొత్త గాజువాక వరకు పాద యాత్ర చేశారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో తలపెట్టిన భారత్ బంద్ లో భాగంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, కేంద్రం మెడలు వంచి అయినా సరే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా , అలానే చాలా ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ కూడా ప్రైవేటీకరణ చేయాలని చూస్తోందని ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు చేతుల్లో పెట్టాలని చూస్తుందని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమాలు, బందులు రాస్తారోకోలు కొనసాగుతునే ఉంటాయని దేవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్షాలనాయకులు కసిరెడ్డి సత్యన్నారాయణ, స్టాలిన్, తెదేపా నాయకులు పల్లా శ్రీనివాసరావు, కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com